
ఓ రోజు ఉదయం తొమ్మిదిగంటలకి మా వారిని ఆఫీసుకి పంపి గేటు మూస్తున్న నాకు పక్కింటి వరండాలో జనం కనిపించారు. ఏమైవుంటుంది చెప్మా? అనుకుంటూ బైట ఆడుతున్న పధ్నాలుగేళ్ల పక్కింటి అమ్మాయి ప్రసన్నని పిలిచి అడిగాను సంగతేమిటని.

"మీకు తెలియదా? ఆంటీ! మా నానమ్మ రాత్రి చచ్చిపోయింది. మా అత్తలు, బాబాయి, పెదనాన్న అంతా వచ్చారు. ఢిల్లీలో వున్న పెద నాన్నకి ఫోన్ చేశారు. వాళ్లు ఇప్పుడు పది గంటలకి ప్లేన్‌లో వస్తారుట" అంది ప్రసన్న.




ఇంటికి తాళం పెట్టి నేను గబ గబా పక్కింటికి వెళ్లాను. మా పక్కింటి సావిత్రి నన్ను చూడగానే ఏడిచేసింది.

"మా అత్తగారు రాత్రి పోయారండీ! ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. ఏనాడూ మాటా మాటా అనుకుని ఎరగం. తల్లీ కూతుళ్లలాగే మసలుకున్నాం. ఆవిడకి సేవ చేసే అదృష్టం లేకుండా పోయింది..." అంటూ ఏదో చెప్తోంది. మనుషులు నిజ జీవితాల్లో కూడా ఎంత బాగా నటిస్తారో అప్పుడే అర్థమైంది నాకు.

"ఊరుకోండి. ఏం చేస్తాం?" అంటూ వాళ్ల ఆడపడుచుల దగ్గరికి వెళ్లాను. వాళ్లు మౌనంగా రోదించారు.

"బాధపడకండి. ఏం చేస్తాం? అమ్మ తిరిగి రాదు. ఆ బాధ నాకు తెలుసు. కాని, ఆవిడకి వయసయిపోయింది. మీరంతా సుఖంగా వుండగా పోవడంకన్నా ఆవిడకి మాత్రం ఏం కావాలి? ధైర్యంగా వుండండి" అని కాసేపు మాట్లాడి వచ్చేశాను.

ఇంటికి వచ్చానన్న మాటే గాని మనసంతా ఏదోలా అయిపోయింది. సావిత్రి అత్తగారి మీద ఎంతో అభిమానమున్నట్లు ఎలా ఏడుస్తోంది? ముందు రోజు జరిగిన సంఘటన కళ్లముందు కదలాడుతోంది.

* * *

"ఊ! లే! లే! నీకే! లేచి మింగు. రోజూ నీకు పిండాకూడు పెట్టలేక ఛస్తున్నాను" అంటూ పక్కింటి సావిత్రమ్మ అత్తగారి మంచం పక్కన బల్లమీద కంచంలో పచ్చడి, అన్నం పెట్టి వెళ్లిపోయింది.

ఆవిడ పాపం లేవలేక లేవలేక మెల్లిగా లేచి కూర్చుని ఆ పచ్చడి మెతుకులు తినలేక ఎక్కిళ్లు ఎక్కుతూ అవస్థ పడుతుంటే మా బెడ్ రూంలోంచి చూసిన నాకు కళ్ల నీళ్లు తిరిగాయి.

అత్తగారు అలా అవస్థ పడుతూ వుండగానే ఈవిడ వంటింటికి, వీధి తలుపుకి తాళం పెట్టి పేత్తవాలకి వెళ్లిపోయింది. నేను చూడలేక వచ్చేశాను.

రాత్రి కూడా సావిత్రమ్మ గొంతు గట్టిగా వినిపించింది అత్తగారి మీద కేకలు పెడుతూ. ఆవిడ నీరసంగ మెల్లిగా నూతిలో పడ్డట్టు ఏదో అంటోంది.

వీళ్లు రాత్రే ఆవిడ పోయిందంటున్నారు. ఇందులో ఏదో వుందని నాకనుమానం వేసింది.

ఎటువంటి మనిషి? ఎటువంటి కష్టాలు అనుభవించింది? నా మనసంతా ఏదోలా అయి అన్నం తినబుద్ధి కాలేదు.


* * *


సరోజమ్మగారికి ఐదుగురు కొడుకులు, ముగ్గురు కూతుర్లు సంతానం. ఆవిడ మొగుడు ప్రకాశరావు ఎడ్వకేట్‌గా మంచి పేరు, డబ్బు కూడా సంపాదించాడు. పది హేను ఎకరాల పొలం, పెద్ద ఇల్లు కొనడమే కాక ఆయన పోయేసరికి పెళ్లాం ఒంటిమీద వంద తులాల బంగారం వుంది. బ్యాంక్ బాలెన్స్ కూడా బాగానే వుంది.

ప్రకాశరావు గారికి డెబ్బై ఏళ్ల వయసులో పక్షవాతం వచ్చింది. ఆయన మంచాన్న పడగానే విల్లు రాశారు. రాసే ముందు భార్యని దగ్గరికి పిలిచారు.

"నీ పేరున కొంత పొలం రాస్తాను. మిగిలినది వాళ్లకి రాస్తాను. నీ తదనంతరం అది ఎవరికి రాయాలనుకుంటే వారికి రాసుకో!" అని చెప్పారు.

"మీరలాంటి మాటలనకండి. మీకు తగ్గుతుంది. మీరు సుఖంగా వుంటారు. నేనే ముందు పోతాను" అంటూ వలవలా ఏడ్చిం




దానిడ.

"ఓసి పిచ్చిదానా! బ్రతికితే మంచిదే! అయినా నాకు డెబ్భై నిండాయి. ఈ వయసులో ఈ జబ్బు వస్తే తిరిగి బ్రతకడం కష్టం. అయినా ముందు జాగ్రత్త మంచిది కదా!

"మీరలాంటి మాటలనకండి. అయినా మనకేం కొరతండీ? మన పిల్లలు రత్నాలు. వాళ్లు నన్ను చూడరు కనుకనా? మీరు లేకపోయిన తరవాత నాకు ఈ జీవితంతోనే పని లేదు. ఆస్తితో ఏం పని?" అంది సరోజమ్మ.

భర్త ఎంత చెప్పినా "నాకు ఆస్తులు, గొడవలు తెలియదు. సిస్తులు వసూలు చేసు కోడాలు చేతకాదు. నాకేం కావాలో పిల్లలే చూసుకుంటారు. వాళ్లకే రాయండి. వాళ్ల రత్నాలు" అంది సరోజమ్మ.

అయినా ప్రకాశరావుగారు స్థిరాస్తి మాత్రం కొడుకులకి, కొంత కూతుర్లకి రాసి, మిగిలిన చరాస్తి, బ్యాంక్ బాలెన్స్ అదీ భార్యకు రాశారు.

సరోజమ్మ కోరుకున్నట్టు భర్త బతక లేదు. వున్నట్టుండి ఓ రోజు రాత్రి ప్రకాశరావుగారు కళ్లు మూశారు. సరోజమ్మ బాధ ఇంతా అంతా కాదు. ఆవిడ ఆ షాక్ నించీ తట్టుకోలేకపోయింది. పిచ్చిదానిలా మారిపోయింది.

తల్లి ఆ వివశత్వాన్ని కొడుకులు ఆసరాగా తీసుకున్నారు. ఆ సమయంలో సరోజమ్మ కొడుకులు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ వచ్చీరాని సంతకం పెట్టేసింది.

బ్యాంకులో డబ్బు కొడుకులంతా పంచేసుకున్నారు. వంటిమీద నగలు కూతుళ్లు అడిగి తీసేసుకున్నారు. ఇంక తన కెందుకు? అన్నట్టుగా అన్నీ అందరికీ ఇచ్చేసింది సరోజమ్మ.

పదమూడు రోజులూ అయ్యేసరికి ఆ ఇంట్లో తండ్రి ప్రాక్టీసు చేస్తున్న నారాయణ, కోడలు సావిత్రి, వాళ్ల పిల్లలు తప్ప మిగతా అంతా వెళ్లిపోయారు.

వెళ్లేటప్పుడు వెళ్లి వస్తానని చెప్పకూడదనే సెంటిమెంట్‌తో ఎవరూ తల్లితో చెప్పలేదు. ఆవిడ పిచ్చిదానిలా ఓ మూల పడి వుంది.

పధ్నాలుగో రోజు ఉదయం సావిత్రి అత్తగారి దగ్గరికి వచ్చి "అలా కూర్చుంటే పనెలా అవుతాయి? మీ అబ్బాయికి కోర్టుకి టైమవుతోంది. లేచి వంట చెయ్యండి" అంది.

మామగారు వున్నన్నాళ్లూ అత్తగారితో, మామగారితో ఎంతో ప్రేమగా మాట్లాడే సావిత్రి ఇలా మాట్లాడే సరికి నిర్ఘాంత పోయింది సరోజమ్మ. నోట మాట రాలేదు. కాసేపటికి తేరుకుని... "వంటవాడేమయ్యాడమ్మా?" అంది మెల్లిగా.

"వంటవాడిని మానిపించేశాం. ఇంక నించీ వాడికి డబ్బెవరిస్తారు? బ్యాంకులో పైసా లేదు".

"అదేమిటమ్మా? మీ మామగారు బ్యాంక్‌లో డబ్బు బాగానే వేశారు. నేనిచ్చుకుంటాను డబ్బు. వంటవాణ్ణి పిలవండి" అంది బాధగా.

"ఆ డబ్బంతా నాన్న మందులకి, ఈ పదమూడు రోజులూ వచ్చిన వాళ్లందరికీ భోజనాలు, దినవారాలు, దానాలు అన్నింటికీ అయిపోయిందమ్మా! ఇంకెక్కడుంది? అయినా నీకు మాత్రం అలా ఒంటరిగా కూర్చుంటే ఏం తోస్తుంది? కాలక్షేపంగా వుంటుంది. నువ్వే చెయ్యి" అన్నాడు కొడుకు నారాయణ.

"ఇంకా నా మనసు కుదుటపడలేదురా! కొన్నాళ్లు సావిత్రిని చెయ్యమను. మెల్లిగా కుదుటపడ్డాక నేను చేస్తాను" అంది సరోజమ్మ చేసేది లేక.

"మీరేం కష్టపడిపోయారు? ఈ పదమూడు రోజులూ ఊరికేనే కూర్చున్నారుగా! నాకు వచ్చిన చుట్టాలందరికీ చాకిరీ చేసి చేసి చేతులు, కాళ్లు పడిపోయాయి. నా వల్ల కాదు. నీరసంగా వుంది. అయినా అలా దిగాలు పడి కూర్చుంటే మనసు కుదుట పడుతుందా?" అంది కోపంగా.

"అవునమ్మా! మెల్లిగా పనిలో పడితే మనసు కుదుట పడుతుంది" అన్నాడు నారాయణ.

చేసేది లేక మనసులో ఎంత బాధ వున్నా భర్త వుండగా వంట వాళ్లని పురమాయించడమే గాని వంట పని ముట్టని సరోజమ్మ వంట

## ఆలస్యానికి కారణం

నేనే దేవుణ్ణి అంటున్న ఒక పిచ్చివాడ్ని పిచ్చాసుపత్రిలో చేర్చారు. అతడి బంధువులు ఒక దివ్యమైన వ్యక్తిగా భావించే స్వామీజీని ఆ పిచ్చివాడ్ని చూసి కరుణించమని వేడుకోగా ఆయన ఆసుపత్రికి వచ్చి పిచ్చివాడితో సంభాషించడం మొదలుపెట్టాడు.

స్వామి: నేనే దేవుడ్ని అంటున్న మాట నిజమా?

పిచ్చి: అవును. నేనే... నేనే దైవాన్ని.

స్వామి: అయితే బ్రహ్మాండమంతా సృష్టించింది నీవేనా?

పిచ్చి: ఆహా! అంతా వారం రోజుల్లో.

స్వామి: వారమా! అదెలా సాధ్యం?

పిచ్చి: ఇంకా ముందే అయ్యేది. కాని మీ గెడ్డాలకు జుత్తు పెంచడంలో ఆలస్యం అయింది. తెలుసా? అన్నాడు. (స్వామీజీ అవాక్కయ్యారు)



పనిలోకి దిగింది.

మనసు అదుపు తప్పుతుంటే దుఃఖిస్తూ వంట చేస్తోంది సరోజమ్మ. ''వచ్చి పోయిన డెబ్బై ఏళ్ల ముసలాయన కోసం ఇంకా ఎన్నాళ్లే దుస్తారు? వింది వింట్లో ఆ ఏడు పేమిటి? మేమందరం బాగుండాలా? వద్దా?'' కసిరింది కోడలు.

''ఛ! ఛ! ఏమిటి? ఈ వంట. మనుషులు తినేలా వుందా? కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకుని చెయ్యకూడదు?'' నారాయణ విసురు.

కొడుకు, కోడళ్ల కొత్త ధోరణికి ఆశ్చర్యంతో స్థాణువులా నిలబడడం తప్ప వేరే జవాబు చెప్పలేకపోయింది సరోజమ్మ.

క్రమేపీ వంటలక్క కన్నా కనాకష్టంగా చూడసాగారు ఆమెని. పట్టు చీరలు, జరీ చీరలే తప్ప మామూలు చీరలు ఏనాడూ కట్టని సరోజమ్మ ఈనాడు నలభై నెంబరు నేత చీరలు కూడా కుట్టుకుని కుట్టుకుని మరీ కట్టుకుంది.

ఆమెని ఐదుగురు కొడుకులు రెండేసి నెలలు, ముగ్గురు కూతుర్లు పదిహేనేసి రోజులు పంచుకుంటున్నారు. మిగిలిన పది హేను రోజులు వుంచుకోడానికి అందరికీ బాధే! గడువు అయిపోగానే టిక్కెట్టు కొని పంపేస్తారు మరొకరి దగ్గరికి.

సరోజమ్మకి వయసు ఎనభై నిండింది. తిరిగే ఓపిక, చేసే ఓపిక తగ్గింది. అందుకే ఆమె బ్రతుకు మరీ ఈసడింపుగా తయారైంది. చూపు, ఒంట్లో ఓపిక తగ్గడంతో తన పని తాను చేసుకోడానికి కూడా మరొకరి సాయం కావలసి వస్తోంది. అందుకే సావిత్రమ్మ తిట్లు, చివాట్లు అత్తగారి మీద మరీ ఎక్కువయిపోయాయి.

నేనిలా సింహావలోకనంలో వుండగా పక్కింటి వాళ్ల చిన్నమ్మాయి అనూరాధ పరిగెట్టుకుంటూ వచ్చింది మా ఇంట్లోకి మా అమ్మాయి ఉమ ఉందేమో అనుకుని.

''ఉమ స్కూలుకి వెళ్లిందమ్మా! అవునూ! రాత్రి మీ నానమ్మ భోజనం చేశారా?'' అడిగాను.

''రాత్రి మా అమ్మ నానమ్మకి కొరివి కారం వేసి అన్నం పెట్టిందాంటీ! నానమ్మకి ఎక్కిళ్లు వచ్చి కొంచెం మజ్జిగ అడిగింది. అందుకు మా అమ్మ బాగా తిట్టింది. నానమ్మ ఏడిచింది. ఆంటీ! ఎవ్వరితోనూ చెప్పకండేం? పొద్దున్న మా అమ్మ, నాన్న రహస్యంగా అనుకుంటు న్నారు. నేను విన్నాను. ఎవ్వరికీ చెప్పలేదు. మీరు కూడా ఎవ్వరికీ చెప్పకండేం?''

''ఎవ్వరికీ చెప్పనులే! ఏమిటో చెప్పు''.

''మరేమో రాత్రి నానమ్మ సీసాలో వున్న నిద్రమాత్రలన్నీ మింగేసిందిట' అంది కళ్లు తిప్పుతూ. ఇలాంటిదేదో అయుంటుందని నేను ముందే ఊహించినా - ఆ నిజం నా మనసుని పిండేసింది.

పిల్లలని మమకారంతో నమ్మి సర్వం ధార పోసి - వారి నిరాదరణకి, తీవ్ర నిరసనకి గురయి తట్టుకోలేక రాని అస్తమయాన్ని బలవంతంగా ఆహ్వానించింది సరోజమ్మ.

## ''సౌందర్యమే సాధన సంపత్తి'' అంటున్న సమంతా ఫాక్స్



పద్దెనిమిది వసంతాలు నిండుకున్న నవీన 'సౌందర్యరాశి'గా పాశ్చాత్య దేశాలలో పేరొందిన సమంతా ఫాక్స్, ఆ మధ్య అమెరికాలో జరిగిన 'న్యూస్ పేపర్ మోడల్' పోటీలో నెం.1 స్థానంలో నిల చింది.

స్విమ్మింగ్ అంటే నాకు చాలా ఇష్టం. దానిని మించిన ఎక్సర్‌సైజు లేదు అంటుంది. అప్పుడప్పుడు డాన్స్ కూడా చేస్తానంటుంది. అమెరికన్ టెలివిజన్‌లో అందరికీ పరిచితురాలైన ఈ అందాల సుందరి సౌందర్యమే సాధన సంపత్తి దానిని ప్రతి యువతీ కాపాడుకోవాలి అంటుంది.

బ్రిటిష్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ హెయిర్ డ్రెస్సింగ్' సంస్థ ''బెస్ట్ డ్రెస్డ్ హెడ్'' బహుమతిని ఇవ్వగా, ఆస్ట్రేలియా లోని ఒక మహిళల పత్రిక బెస్ట్ కవర్ పెర్స నాలిటీ'గా గుర్తించింది. •

